గత రెండు దశాబ్దాల నుండి భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం మొదలైన ఉద్యమాలనుండా తమ ప్రత్యేక అస్తిత్వాన్ని నిలుపుకొని ఏ ఉద్యమానికి చెందని స్వతంత్ర మానవతా బాటములో అన్ని ప్రక్రియలలో రచనలు చేశారు. శ్రీ తిలక్ దివంగతులయ్యే వాటికి వారి వయస్సు దాదాపు 50 సంవత్సరాలున్నా రచనా శైలిలో, భావధోరణిలో నిరంతరం నిత్యనూతనతతో, నవ కవుల భుజం తట్టి ప్రోత్సహిస్తూ స్వయంగా హృదయస్పందన కలిగించేలా రచనలు చేసిన శ్రీ తిలక్ మృత్యువు తెలుగు అధునికవాఙ్మయానికి తీరని లోటు.

అధునిక వచన కవిత్వములో వారి మార్గం, ప్రయోగం విశిష్టమైనది, వచన కవిత్వాన్ని ఈనాడింతకొన్న పండితులను కూడా తలలూగించిన వారి కవిత్వం వచన కవిత్వములో ఒక ధోరణిని సృష్టించినది.

వారి కథలు "సముద్రపు అంచులు" "ఉరి చివరి ఇల్లు", "నల్లతెల్లరోడ్డు" "దేవుణ్ణి చూసినవాడు" అతని రాజ సాన్నిధ్యం పీపెన్

ప్రసుతం వారి స్మృతిచిహ్నముగా వారి నివాసం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె మిగిలి వున్నారు

ఉత్తర వియత్‌నామ్‌లో అమెరికా చర్యకు ఫ్రాన్సు ఖండన

ప్యారిస్, జూలై 8

ఉత్తర వియత్‌నామ్‌లోని హానోయ్ హైఫాలపయి అమెరికా జాబులు కురిపిస్తుండటాన్ని ఫ్రాన్సు నేడు ఖండించింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
సాంకేతిక విద్యాశాఖ
ప్రకటన

I. (ఎ) తెలంగాణ ప్రాంతంలో పాలిటెక్నిక్స్ మరియు మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో 1966 జులై నుండి ప్రారంభించవున్న కెపెక్‌కు 8 సం. డిప్లొమా కోర్సులు మరియు 2 సం డిప్లొమా కోర్సుల మొదటి సంవత్సరమునకు ప్రవేశమునకై నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. కొన్ని సందర్భములు మరియు కోర్సుల విషయంలో వ్యతిరేకంగా చేయబడిన ప్రత్యేక ఏర్పాట్లుతప్ప ప్రవేశమునకు రాష్ట్రములోని తెలంగాణ ప్రాంతీయ నివాసులు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు.

(బి) ఆంధ్ర ప్రాంతమునకుచెంది నగరంలో పనిచేయుచున్న ప్రభుత్వాధికారుల పిల్లలుకూడా తెలంగాణ ప్రాంతీయ ఇనిస్టిట్యూట్లలో ప్రవేశమునకు దరఖాస్తు చేయవచ్చును. అయితే తమ తండ్రి ఆఫీసులో పనిచేయుచున్నట్లు సాక్ష్యాధారమైన సర్టిఫికెట్ జతపరుచవలెను.

(సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రి తెలంగాణ ప్రాంతంలో సెకండరీ స్టేజి మరియు పి. యు. సి. లేక సమానమైనది. లేక హెచ్. ఎస్. సి. (మల్టీపర్పస్) పరీక్షలు ప్యాసయినట్టి వారు వృత్తి కోర్సుల ప్రవేశమునకు అర్హులు అట్టి వారి తలిదండ్రులు 1-11-66 తరువాత హైదరాబాద్ నగరంలోవుంటూ లోకఫయిడ్ నివాసు లై వుండవలెను. ప్రతికోర్సులో రిజర్వ్ I (తెలంగాణ ప్రాంతనగర జోను)కి లభించే మొత్తం సీట్లలో 5% మూడు మించివుండవు.

(డి) పైన పేర్కొన్నట్టి అధికార, అనధికార ఉద్యోగుల పిల్లలు ఆంధ్రి ప్రాంతంలోని యూనివర్సిటీ ప్రాంతమునకు చెందిన తమ మెరిట్ పైన ఎంపిక వుండును.

ఇ) పైన పేర్కొన్న తెలంగాణ ప్రాంతీయ అభ్యర్థులు (బి) మరియు (సి)ల బయట ప్రవేశములుగలట్టివారు సంబంధించిన ఇనిస్టిట్యూట్లలో ప్రవేశము పొందకలిగినట్టివారు, ఎంపికకై ఏ యితర విధానం లేకుండా తెలంగాణకు అనుకొనియున్న జిల్లాలో ప్రాధాన్యంగాను ఆంధ్ర ప్రాంతంలోని ఇనిస్టిట్యూట్లలో ప్రవేశము పొందగలరు.

(ఎఫ్) హైదరాబాద్, నిజాం ప్రాబాద్ ఇంటనగరములలో నివాసముగల డిపెన్సు వ్యక్తులతోసహా కేంద్ర ప్రభుత్వోద్యోగులు, తమ భార్య, పిల్లలకు ప్రవేశమునకు, నివాసము నేటి బిటి సర్టిఫికెట్లు పంపుట నిషేధించబడింది.

2. ఇనిస్టిట్యూషన్స్ మరియు కోర్సులు (8 సం॥ కోర్సు)

(I) సివిల్ (II) ఎలక్ట్రికల్ (III) మెకానికల్ ఇంజనీరింగ్ } హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, మహబూబ్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్స్‌లో.

(IV) ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ } హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్

(V) 2 సం॥ కాలపు ఫార్మసీ ,, ,,

(VI) మైనింగ్ ఇంజనీరింగ్ } కొత్తగూడెం ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్

టెక్నీషియన్లకు 2 సం॥ డిప్లొమా కోర్సులు

(I) సివిల్ (II) ఎలక్ట్రికల్ (III) మెకానికల్ (IV) మెకానికల్ (ఆటో) } హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్

3. అభ్యర్థుల ఎంపిక. ప్రవేశమునకై రాష్ట్రపు తెలంగాణ ప్రాంతము దిగువ ప్రకారం రెండు జోనులో విభజించబడింది:-

1. సిటీస్ జోన్: హైదరాబాద్, నిజామాబాద్ నగరములతో సహా హైదరాబాద్ జిల్లా.
2. జిల్లాలజోన్: తెలంగాణ ప్రాంతపు మిగతా 8 జిల్లాలు.

4. రెండు జోన్‌ల పూర్తి తెలంగాణ ప్రాంతీయ అభ్యర్థులు తెలంగాణ ప్రాంతంలోని ఇనిస్టిట్యూట్లలో (2 సం॥ మరియు 3 సం॥) అన్ని కోర్సులకు దరఖాస్తులు ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్, హైదరాబాద్‌కు పంపవలెను. దరఖాస్తుఫారం ఖరీదు 50 పైసలు నగదులో కాని లేక ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాద్ పేర ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ద్వారా కాని చెల్లించవలెను మనియార్డర్లు, పోస్టేజి స్టాంపులు అంగీకరించబడవు. దరఖాస్తు ఫారమువైపు పంపే రిజిస్ట్రేషన్ వెంట 25 × 10 సె మిమీ స్వంత అడ్రసు గలిగి 15 పైసలు పోస్టేజిస్టాంపు వున్నట్టి కాపిని మరియు పోస్టల్ అధికార్లచే యివ్వబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు జతపరుచవలెను. అట్టి ఇండియన్ పోస్టల్ ఆర్డరుపైన 10-6-66 కు పూర్వపు తేదీవేసి వుండకూడదు.

పూరించిన దరఖాస్తుఫారములు రిజిష్టర్డు పోస్టుద్వారా లేక వ్యక్తిగతంగా ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాద్‌కు 27-7-66 సా॥ 5-0 గం. లోపు అందజేయవలెను

5. I) ప్రత్యేక రిజర్వేషన్లు: ఆంధ్ర ప్రాంతీయ నివాస అభ్యర్థులకు కొత్తగూడెం ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో లభించే సీట్లలో 1/3 వంతు గలవు. అట్టి వారు దరఖాస్తులు ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాద్ నుండి పొంది పైన పేర్కొన్న తేదీకి అందజేయవలెను.

(II) కొత్తగూడెం ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో మద్రాసు రాష్ట్రమునకు చెందిన అభ్యర్థులకు ఎల్. మైనింగ్ ఇంజనీరింగ్‌లో ప్రవేశానికి 2 చొప్పున 4 సీట్లు రిజర్వుచేయబడినవి. నిర్ణీత ఫారములో దరఖాస్తులలో వామినేషన్లు గడువుతేదీలోపు సంబంధించిన సాంకేతిక శాఖాధికారి ద్వారా హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌కు పంపవలెను.

6. ప్రవేశానికి విద్యాయోగ్యతలు (8 సం॥ కోర్సు)

(1) పాలిటెక్నిక్స్, మైనింగ్ ఇనిస్టిట్యూట్లలో 8 సం॥ డిప్లొమా కోర్సులు ప్రవేశమునకు దిగువనజూపారిచిన విద్యాయోగ్యతలలో ఏదయిన ఒకటి కలిగి యుండవలెను.

(ఎ) 1951 లో ప్యాసయిన వారి విషయంలో యూనివర్సిటీకోరుల చదువుటకు లేక పబ్లిక్ సర్వీసు ప్రవేశమునకై అర్హతతో ప్రీ టెక్నాలజికల్ కోర్సు లేక అకడమిక్ కోర్సు ఎంపికకలిగియుండి ఎస్ ఎస్ ఎల్ సి పరీక్ష ప్యాసు లేక సమానమైన పరీక్ష.

లేక

(బి) 1952 లో ప్యాసయినట్టి వారి విషయంలో యూనివర్సిటీకోర్సులు చదువుట లేక పబ్లిక్ సర్వీసుల ప్రవేశమునకు అర్హతతో లైఫికేటెడ్ కోర్సుల క్రింద ఇంజనీరింగ్‌తో కంపోజిట్ గణితము లేక ప్రీ టెక్నాలజికల్ కోర్సులతో అకడమిక్ కోర్సుకు ఎంపికకలిగియుండి ఎస్ ఎస్.ఎల్ సి. పరీక్ష ప్యాసు లేక దానికి సమానమైనది.

లేక

(సి) గుర్తింపబడిన యూనివర్సిటీ ఇంటర్‌మీడియట్ పరీక్ష లేక పార్టు II లో (గణితము, ఫిజిక్స్, కెమిస్ట్రీ) లేక గుర్తింపబడిన యూనివర్సిటి ప్రీ యూనివర్సిటీకోర్సు గణితము, ఫిజిక్స్ సైన్సులతో ప్యాసు లేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష కంపోజిట్ గణితములతో విడిగా ప్యాసుఅయి పబ్లిక్ సర్వీసు అర్హతతో అకడమిక్ కోర్సు లేక ప్రీ టెక్నాలజికోర్సు ఎంపికకలిగి యుండి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసు.

లేక

(డి) గణితము ఐచ్ఛికంగా మెట్రిక్యులేషన్ లేక హెచ్. ఎస్. సి. లేక హెచ్. ఎస్. సి (టెక్నికల్) లేక సమానమైన పరీక్ష

లేక

(ఇ) యూనివర్సిటీ కోర్సులు చదువుటకు లేక పబ్లిక్ సర్వీసు ప్రవేశమునకు అర్హతతో ఇంజనీరింగ్ సబ్జెక్టులు లేక గణితము సైన్సుతో అకడమిక్ కోర్సు ఎంపిక కలిగియుండి మల్టీ పర్పస్ స్కూల్ (12 తరగతి పరీక్ష) హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్షలోప్యాసు లేక దానికి సమానమైనది.

లేక

(ఎఫ్) గవర్నమెంట్ జూనియర్ టెక్నికల్ స్కూల్ తుది సంవత్సరపు సర్టిఫికెట్ పరీక్షలో ప్యాసు.

2. ఫార్మసీలో 2 సం. డిప్లొమా కోర్సులో ప్రవేశము పొందదలచిన అభ్యర్థులు యూనివర్సిటీ కోర్సులు లేక పబ్లిక్ సర్వీసులకు అర్హతతో ఎస్.ఎస్. ఎల్. సి/ మెట్రిక్యులేషన్/ హెచ్. ఎస్. సి/ మల్టీపర్పస్ స్కూల్స్ 12వ తరగతి పరీక్ష లేక సమానమైనది.

3 ఒకే పర్యాయములో (మొదటి పర్యాయమేఅయి వుండనవసరం లేకట్టిది) అన్ని సబ్జెక్టులలో యోగ్యత పరీక్ష ప్యాసయినట్టి అభ్యర్థులు ప్రవేశమునకు దరఖాస్తు చేయుటకు అర్హులు.

ఎస్. ఎస్. ఎల్ సి పరీక్ష ప్యాసవుటద్వారా యోగ్యులైన అభ్యర్థులు ఇంటర్ మీడియట్‌లో పేర్కొన్న సబ్జెక్టులు లేక పి. యు. సి పరీక్ష లేక విడిగా కంపోజిట్ గణితములు ప్యాసయినట్టివారు, టెక్నిక్ పరీక్ష అనగా ఎస్. ఎస్ ఎల్. సి పరీక్ష ఒకే పర్యాయంలో ప్యాసయి వుండవలెను.

4. (ఎ) యోగ్యతా పరీక్షలో గణితములు (ఐచ్ఛికం, సామాన్యము) జనరల్ సైన్సు సోషల్ స్టడీస్ సబ్జెక్టులలో మొత్తం మార్కులు 450/ తక్కువ పొందియున్నవారు దరఖాస్తులు పంపుటకు అనర్హులు. అయితే షెడ్యూల్డు తరగతులు / షెడ్యూల్డు జాతులకు యీ పరిమితి 35 శాతముకు తగ్గించబడింది.

(బి) తుది సంవత్సరపు జూనియర్ టెక్నికల్ స్కూల్ సర్టిఫికెట్ పరీక్ష ప్యాసైనట్టి అభ్యర్థులు అన్ని సబ్జెక్టులో అగ్రిగేట్‌లో 45 శాతము మార్కులకంటె తక్కువ పొందినవారు దరఖాస్తులు పంపుటకు అర్హులు అయితే షెడ్యూల్డు తరగతులు / షెడ్యూల్డు జాతులకు యీ పరిమితి 40 శాతంకు తగ్గించబడింది.

(సి) ఇంజనీరింగ్ సబ్జెక్టులతో హెచ్. ఎస్. సి (టెక్నికల్) పరీక్ష లేక హాయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్ష (మల్టీపర్పస్ స్కూల్స్ 12వ తరగతి పరీక్ష) లేక లైఫికేటెడ్ కోర్సుల క్రింద ఇంజనీరింగ్ సబ్జెక్టులతో ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్ష పాసైన సవారికి ఏకోర్సులలో నైన ప్రవేశమునకు ఎంపికచేయుటలో కొంత వెయిటేజ్ యివ్వబడును.

టెక్నీషియన్‌లకు 2 సం॥ డిప్లొమా కోర్సులు

2 సం॥ టెక్నీషియన్‌ల డిప్లొమా కోర్సులలో ప్రవేశమునకు కనీసవిద్యా యోగ్యతలు దిగువ ఎంపికయినవాటిలో పి. యు. సి. లేక హెచ్. ఎస్. సి (మల్టీ పర్పస్) లేక ఇంటర్ మీడియట్ లేక సీనియర్ కే బ్రిడ్జి.

(i) గణితములు ఫిజిక్స్ సైన్సులలో గుర్తించిన యూనివర్సిటి. ప్రీ యూనివర్సిటీ కోర్సులో ప్యాసు.

లేక

(ii) గణితములు, ఫిజిక్స్ సైన్సులు ఐచ్ఛికసబ్జెక్టులుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు హాయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ (మల్టీపర్పస్)లో ప్యాసు.

(ఎ) గణితములతో సహా సోషల్ స్టడీస్ విడి సబ్జెక్టుకు అదనముగా "ఎలక్ట్రిక్స్" క్రింద రెండు ఇంజనీరింగ్ సబ్జెక్టులు మరియు (అప్లయిడ్ గణితములు. సైన్సు) ఒక సబ్జెక్టుగా తీసుకొన్న అభ్యర్థులు

(బి) కొనిన ఇంజనీరింగ్ సబ్జెక్టులకు అదనముగా రెండు విడి సబ్జెక్టులు గా గణితముల ఇంజనీరింగ్ మరియు సైన్స ఇంజనీరింగ్ తీసుకున్న అభ్యర్థులు కూడా ప్రవేశమునకు అర్హులు.

లేక

(iii) గణితములు, ఫిజిక్స్ కెమిస్ట్రీ మొత్తం 8 ఐచ్ఛికములతో గ్రేడ్స్‌లో ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ సీనియర్ కేంబ్రిడ్జి పరీక్ష సర్టిఫికెట్.

లేక

(iv) పార్టు II లో గణితము, ఫిజిక్స్, కెమిస్ట్రీల పరయినతో గుర్తించిన యూనివర్సిటి ఇంటర్ మీడియట్ పరీక్షలో ప్యాసు.

లేక

(v) గణితములు మరియు ఫిజికల్ సైన్సులతో పరైన సమానమయిన పరీక్ష

(vi) పైన పేర్కొన్న పరయిన పరీక్షను ఒకే పర్యాయం అన్ని సబ్జెక్టులలో ప్యాసయినవారు (అయితే ఇది మొదటి పర్యాయం అయివుండ నవసరం లేదు) ప్రవేశమునకు దరఖాస్తు చేయుటకు అర్హులు.

(vii) యోగ్యతా పరీక్షలో "ఎలక్ట్రిక్స్"లో 45 శాతమునకు తక్కువ పొందినవారు దరఖాస్తు చేయుటకు అనర్హులు. షెడ్యూల్డు తరగతులు / షెడ్యూల్డు జాతులకు చెందినవారికి యీ పరిమితి 35 శాతంకు తగ్గించబడింది.

vii (ఎ) షెడ్యూల్డు తరగతులకు 14 శాతం మరియు షెడ్యూల్డు జాతులకు 4 శాతం సీట్లు రిజర్వు చేయబడినవి.

(బి) విరాళయులయిన స్వర్ణకారుల పిల్లలకు 1 శాతం రిజర్వు గలదు.

(సి) (i) ప్రవేశమునకై పై సర్టిఫికెట్లు కలిగియున్న అర్హత నాలిక్యాలెట్స్‌తో గుర్తించి ఒకసంవత్సరం శిక్షణ పొందిన ఎస్.సి సి లేక ఎ.సి సి.వర్కింగ్ క్యాలెట్‌తో కాలర్ విషయంలో "బి" "ఎ" 1 లేక బి 2" సర్టిఫికెట్లు, కాలల విషయములో 'ఎ' లేక 'బి' 1 లేక 'బి 2' ఎస్. సి. సి డైరెక్టర్ నుండి "ఈ వ్యక్తి కోర్సులో వృత్తి శిక్షణయు మరియు విద్యార్థిగా తీసుకొని కోర్సు కొనసాగి చి సర్టిఫికెట్ పొందుటకు అర్హుడని సర్టిఫికెట్ పొంది యుండవలెను వీరికి 8% సీట్లు రిజర్వు.

(ii) గేమ్స్ స్పోర్ట్సులో రాష్ట్రము లేక యూనివర్సిటి ప్రాతినిధ్యం పొందిన అభ్యర్థులకు 1 శాతం సీట్లు రిజర్వు చేయబడినవి.

(iii) యూనివర్సిటిచే పేర్కొనబడినఎలక్యూషన్ చర్చలు వ్యాసములు, లోకకళ లో పాల్గొన్నట్టి విద్యార్థులకు మరియు బెనిలెంట్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ పొందిన వారికి 1% సీట్లు రిజర్వుచేయబడినవి.

VIII. వయః పరిమితులు: మైనింగ్ ఇంజనీరింగ్ తప్ప మిగతా కోర్సులలో ప్రవేశం పొందదలచే అభ్యర్థులు 1-7-1966కు 15 సం పూర్తయి 21 సం. పూర్తికాని వయస్సు కలిగియుండవలెను. మైనింగ్ ఇంజనీరింగ్‌లో ప్రవేశం పొందదలచేవారు 1-7-66కు 17 సం. పూర్తయి 21 సం పూర్తికాని వయస్సు కలిగియుండవలెను. షెడ్యూల్డు తరగతులు/ జాతుల అభ్యర్థుల విషయంలో 3 సం. ఉన్నత వయఃపరిమితి సడలింపుగలదు. ఏ పరిస్థితులలోను ఏ విషయంలోను వయఃపరిమితుల సడలింపులేదు.

IX ఇతరయోగ్యతలు మామూలే అన్ని ఇనిస్టిట్యూట్స్ లోని అన్ని కోర్సులకు ప్రవేశమునకు స్త్రీలు కూడా అర్హులే.

X. నిర్ణీతఫారములో కాక ఇతరవిధంగా తయారుచేసిన దరఖాస్తులు. పైన 4 వ పేరాలో పేర్కొన్న అధికారికాక ఇతర అధికారికి అడ్రసుచేసిన దరఖాస్తులు, గడువు తేది తర్వాత అసంపూర్తి దరఖాస్తులు మరియు పొరపాట్లు గల దరఖాస్తులు ఏవిధమైన దృష్టి తీసుకొనక పూర్తిగా నిరాకరించబడును.

XI ప్రవేశం పొందదలచిన అభ్యర్థులు "నివాసపు సర్టిఫికెట్‌కు" అదనముగా సెకండరీ స్టేజిలో తమ స్కూలింగ్ మరియు పి. యు. సి లేక సమానమైనది లేక హెచ్. ఎస్. సి. మల్టీ పర్పస్) పరీక్ష ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతంలోని సర్టిఫికెట్ జతపరుచవలెను

XII పైయున యితర వివరములకు, హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌తో సంప్రదించవచ్చును.

సం/- టి. ఆర్. దాస్
సాంకేతిక విద్యాధికారి,
హైదరాబాద్

హైదరాగూడ,
హైదరాబాద్

మలేసియా సైనికాధికారులకు భారత దేశములో శిక్షణ

కౌలాలంపూర్, జులై 8

భారతదేశములో ఆరునెలల శిక్షణ కయి ఇద్దరు మలేసియన్ సయినికాధికారులు వెళ్ళుచున్నారు వీరు సెకండ్ లెఫ్టినెంటు కార్టారింగ్ సెకండ్ లెఫ్టినెంట్ మహ్మద్ స్కారిబిన్ సర్కాలి.

ప్రజాస్వామ్యానికి గ్రంథాలయాలు పునాదిరాళ్లు
కోట్టాయమ్‌లో శ్రీమతి ఇందిర అభిభాషణ

కోట్టాయం, జులై 8

గ్రంథాలయాలు ప్రజాస్వామ్యానికి పునాదిరాళ్ళవంటివని మొన్న ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభివర్ణించారు. జ్ఞాన సముపార్జన ద్వారానే పౌరులు తమ హక్కులను కర్తవ్యాలను గ్రహించి మంచి పౌరులకు మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోగలరని ప్రధాని అన్నారు.

దక్షిణ భారతదేశంలో అతి పురాతనమైన గ్రంథాలయాల్లో ఒకటైన జార్జి మెమోరియల్ గ్రంథాలయాల నూతన భవనాలకు కొట్టాయమ్‌లో శ్రీమతి ఇందిరాగాంధి శిలాన్యాసం చేశారు.

రష్యాలో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ కె. పి. యస్. మీనన్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో శ్రీమతి ఇందిర ప్రపంచమంతా విజ్ఞానాన్ని ఎన్నోవిధాలుగా ఆర్జించవచ్చునని ముఖ్యంగా పుస్తకాలవల్ల సుఖంగావిస్తృత విజ్ఞానాన్ని పొందవచ్చునని అన్నారు

కేరళ రాష్ట్ర సమస్యలను అవి ప్రస్తావిస్తూ ఏ సమస్య కూడా ఆపరిష్కారంగా వుండజాలదని, కేరళలో సమస్యలు క్రమంగా పరిష్కరించబడగలవని, వాయిదా వేస్తున్నందువల్లనే ఆ సమస్యలు అటేమవుతూ వుంటాయని చెప్పారు.



హైదరాబాదు

మంగళవారము జులై 5
(416.4 మి 740 కిలోసై)

ఉ॥ 6-00 వందే మాతరం కార్యక్రమ వివరణ, 6-10 భక్తిరంజని, 6-40 అం-వా. 6-45 సూక్తిముక్తావళి, 6-50 సుస్వరవల్లరి, 7-00 తె-వా, 7-15 విజయవాడ వరె 7 45 సుగమ సంగీత 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వరె 9-00 వాతావరణ మాచన. ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 13-05 ప్రసార సమాప్తి.

13-30 శాస్త్రీయ కార్యక్రమము, 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 చిత్రధ్వని, 1-50 తె-వా, 2-00 వాతావరణ మాచన, లలిత సంగీతము 2-10 ఉ-వా, 2-20 వయొలిన్, సితార్ యుగళము. 2-30 ఉన్నత పాఠశాలలకు 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వరె 6.00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 7.30 రేడియో వార్తావాహిని 7 45 చిత్రరంగిణి 8.00 ఉభయకుశలోపరి 8-15 ప్రసంగము 8.30 ఢిల్లీ నుండి రిలే, 8.45 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9 15 ఫోక్స్, 9.30 సంగీత నాటిక 10.30 అం-వా 10.35 అవగణమన, ప్రసార సమాప్తి.

నేటి రాత్రి

(కొత్త ప్రింటు)

బసంత్ - హైదరాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-30
ప్రదర్శించబడుచున్నది:
రాజరాజేశ్వరి—వరంగల్

తప్పక చూడండి!
రెండు నిండు గుండెల
అనుబంధానికి
అందమైన నిర్వచనం:

దీపక్ - హైదరాబాద్
ఆటలు: 2-00, 5-45, 9-30

విజయవాడ

357 1 మి 840 కిలోసై

ఉ॥ 6-00 వందేమాతరం తుళ్ళో దయం ప్రసార విశేషాలు, 6-10 భక్తిరంజని, 6-30 అం-వా. 6-45 సూక్తిముక్తావళి, 6.50 జానపదగీతి 7-00 తె-వా, 7 15 ఎమ్. సత్యవతి 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 అం-వా, 8 15 హిం-వా, 8-30 యమ్. వి. సత్యనారాయణ రావు వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11 05 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదునుండి రిలే, 12 05 గానసుధ .2-15 వార్తలు-వ్యాఖ్యలు 12.30 శాస్త్రీయ కార్యక్రమము, 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1 50 తె-వా, 2-00 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలితసంగీతంవద్యపఠనం, 6-00 అం-వా 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా, 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతము, 7-30 రేడియో వార్తావాహిని 7 45 చిత్రరంగిణి 8.00 ఉభయకుశలోపరి 8-15 ప్రసంగము 8.30 ఢిల్లీ నుండి రిలే, 8.45 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9 15 ఫోక్స్, 9.30 సంగీత నాటిక 10.30 అం-వా 10.35 అవగణమన, ప్రసార సమాప్తి.

అంజలి
జనరల్ బజార్, నిజాం-దాబాద్
ఫోన్: 74815

మహాలక్ష్మి జాతర సందర్భమున
ఉ॥ 10-30 కు ప్రత్యేక ఆట

తోటలో పిల్ల
కోటలో రాణి
(తెలుగు)

తా॥ కాంతారావు, రాజశ్రీ
రాజశ్రీ, గీతాంజలి.
రేట్లు: 60 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80

నేడే చూడండి

మ్యాట్నీ షో 11 గంటలకు

రాజేశ్వర్ - నిజామాబాద్

పద్మశ్రీ వారి:
సిరిసంపదలు

తా॥ వాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, సావిత్రి, గిరిజ వగైరా

నేడే చూడండి
అమరావతి చిత్రవారి:
పాదుకా పట్టాభిషేకము

తా॥ కాంతారావు, బాలయ్య, హరనాథ్, దూళిపాళ, రమణారెడ్డి, కృష్ణకుమారి, సూర్యకాంతం వగైరా.
సంగీతం: ఘంటసాల
రాజేశ్వర్ - నిజామాబాద్
రోజూ 3 ఆటలు:
2-30, 6-00, 9-30
-ఉషా రిలీజ్

నేడే చూడండి



రీగల్ - ఖైరతాబాద్
ఆటలు: 6-30, 9-30
అందనవయస్క

నేడే చూడండి

తా॥ శారదా, మనోకుమార్, విమ్మి, ప్రాణ్, జానీ, మన్‌మోహన్ కృష్ణ, ధుమల్, మోహన్ టోటి.
దర్శకత్వం: రాజ్ ఖోస్లా
సంగీతం: రవి
పాటలు: షకీల్
లిబర్టీ హైదరాబాద్ ప్రాక్టర్ హైదరాబాద్
ప్యారడైజ్ హైదరాబాద్
ఆటలు 3-30, 6-30 9-30
శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి:
నీలా ప్రొడక్షన్స్ వారి:
అడవి పిల్ల (తెలుగు)
దర్శకత్వం: ఎం. కృష్ణన్
రాహత్ - ముషీరాబాద్
ప్రతిరోజూ 3 ఆటలు: 2-45, 6 00, 9-30
ప్రత్యేకాకర్షణ
శ్రీశైలక్షేత్ర మహిమ రెండు రీళ్లు చూపబడును.
—పి. వి. వి. యస్. యం. రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి:
పి. వి. వి. ఎస్. ఎమ్. ప్రొడక్షన్స్:
భళ్లి విక్రమార్క (తెలుగు)
తా॥ ఎస్. టి. రామారావు, అంజలి, ఎస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ.
మనోహర్ - నిజామాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30
—పి. వి. వి. ఎస్. ఎమ్. పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి
విక్రమ్ ప్రొడక్షన్స్:
అమరశిల్పి జక్కన్న
(ఈస్టుమన్ కలర్)
నిర్మాత, దర్శకత్వం: బి. ఎస్. రంగా
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
తా॥ ఎ. వాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, మార్యకాంతం, హరనాథ్.
అలంకార్ - నిజామాబాద్
ఆటలు: 3 00, 6-30, 9-30

విజయవంతమైన 10వ సంయుక్త వారం

శ్రీ విఠల్ ప్రొడక్షన్స్:

అగ్గిబరాటా

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: సంగీతం
వి. విఠలాచార్య విజయ కిష్ణమూర్తి

తా: ఎన్. టి. రామారావు, రాజశ్రీ, వాణిశ్రీ, ముక్కామల, రామదాస్ (కొత్త నటుడు), రమణారెడ్డి, మధుమాల (కొత్త నటి), కాలకృష్ణ.

అశోక్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు 5వ వారం! లక్ష్మి—వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి:

ఎన్. ఎ. టి. వారి:

పాండురంగమాహాత్మ్యం

(సరికొత్త ప్రింటు)

తా ఎన్. టి రామారావు వి. సరోజాదేవి. అంజలి నాగయ్య, శివరావు

దర్శకత్వం: కె కామేశ్వరరావు సంగీతం: టి. వి. రాజు

కమల్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30

—శ్రీ వేణుగోపాల్ ఆర్టు పిక్చర్స్ రిలీజ్.

7-7-66 గురువారం ఉ॥ 11 00 గం.

ఆటతో ప్రారంభం

తా: ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, జమున, ఎల్. విజయలక్ష్మి, సూర్యకాంతం, రమణారెడ్డి.

కమల్ (హైదరాబాద్) — రాజేశ్వర్ సికింద్రాబాద్

రోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు రామా (వరంగల్) — అశోక్ నిజామాబాద్

—ఎన్. ఎస్. ఎ. వి. రిలీజ్

23వ మహత్తర వారం

శ్రీజయ ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సంగీతం:
సి. పుల్లయ్య ఘంటసాల

తా: యస్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్ బాబు.

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

ప్రభాత్ - నిజామాబాద్

వెంకటలక్ష్మి - ఖమ్మం

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

6వ సంయుక్త వారం

వినోదానికి, చక్కటి సన్నివేశాలు మేటి చిత్రం

చారుచిత్రా సమర్పించు:

మమత

(ఈస్ట్‌మన్ కలర్)

తా: అశోక్‌కుమార్, దర్శేంద్ర, సుచిత్రాసేన్, కాళీపాద చక్రవర్తి.

దర్శకత్వం: సంగీతం:
అసిత్‌సేన్ రోషన్

జమ్‌ఖాన్ - హైదరాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

ఆటల సమయాలలో ఉన్నత రెండు తరగతులకు అడ్వాన్సు బుకింగ్

మరియు లిబర్టీ నాందేడ్ — అలంకార్ లాతూర్

త్వరలో

సాదియా బారంగాబాద్

-అశోక్ దేశాయ్ అండ్ కం. రిలీజ్

8-7-66 శుక్రవారం గొప్ప విడుదల

ఈ చిత్రం కలకత్తాలో 58 వారములు ఆకర్షించిందెందుకు?

కాంచే ప్రేక్షకుల హృదయాలు నాస్వాదించిందెందుకు?

మీరు చూచి నిర్ణయించుకోండి!

సత్యన్‌బోస్:

మేరేలాల్

దర్శకత్వం: సత్యేన్‌బోస్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

అశోక్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

—కమలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by W. Narothama Reddi M. A. for the Golkonda publications, Ltd at Golkonda printing press Hyderad (A.P.)

వ్యవసాయ విజ్ఞానం

వ్యవసాయదారులకు జులై మాసానికి సూచనలు

వరిపంటకు చీడలు, తెగుళ్ళు

వరిపంటకు చీడలు, తెగుళ్ళు పట్టకుండా వరి తవాలను చల్లి, ఊడ్పులు పారంభించిన ఘట్టం నుండే జాగ్రత్త పడాలి. 80 శాతం వరి విత్తనాలను ఒక పాళ్ళు అగ్రోసాన్ జి ఎస్.ను ఉపయోగించి శుద్ధిచేయాలి. దీని! వరి విత్తనాలను, అగ్రోసాన్ జి గుండ్రముగా తిరుగే పర్సాటులకు ఒక పీపాలో పోసి, విత్తనాలకు బాగా మందుపట్టుకట్లు తిప్పాలి. అకుమళ్ళ నుంచి వరి అకును తీయడానికి ఒక వారం ముందుగా పారాథియాన్ మిళ్ళామాన్ని (ఫోలిడాల్), తామర తిప్పలి వాళకాపథాన్ని నీటిలో కలిపి అకుమళ్ళలో చల్లాలి. ఇదే విధముగా పంటపొలాలకు వర్షాధారపు వరి నారుంచి పైపరిచిన ఫోలిడాల్ మైకాఫ్ మిశ్రమాన్ని చేనులో కూడా మూడు వాలుగు పర్యాయములు చల్లాలి. దీనిని ఈ ప్రకారం సూచించిన ప్రకారం చల్లవచ్చును. మొదటి పర్యాయం: ఊడ్చిన 2 నుండి 3 వారాలకరుకాత. రెండవపర్యాయం:- మొదటి పథ్యాన్ని చల్లిన ఒక నెల తరువాత. మూడవపర్యాయం:- వరి చేను పూత పూయడానికి ఒక వారం ముందు.

అయితే చుట్టుపట్ల చేలలో గాని మీ చేనులో గాని చీడలు, తెగుళ్ళుపట్టే సూచనలు కన్పించితే పైమిశ్రమాన్ని వాటికి అనుగుణముగా సరియైన సమయంలో చల్లాలి. ఒక పాళ్ళు వామ తిప్పిధ్రి వాళకాపథాన్ని 100 లిటర్ ఫోలిడాల్ని, 40 గాలన్‌ల నీటిలో కలిపి పైమిశ్రమాన్ని తయారు చేయవచ్చును. పంటనష్టం కాకుండా కలిగే లాభముతో ఈ మిశ్రమానికి అయ్యే ఖర్చును పోల్చిచూస్తే ఇది చాలా చౌకైనది చెప్పాలి.

కొబ్బరి తోటలకు ఎరువులు

చేలలో తగినంత తేమవున్నప్పుడు కొబ్బరితోటలను ఎరువునివేసిన తరువాత తేలికగా వర్షాలు కురిసినప్పుడు ఎరువు మొక్కలకు బాగా సరఫరా అవుతుంది.

అయితే భారీవర్షాలవలన ఎరువు కొట్టుకొనిపోకుండా జాగ్రత్తపడాలి. దీనికి నేలను బాగా తెల్లబారిన తరువాత గాని, దున్నిన తరువాతగాని ఎరువు వేయడం మంచిది. పశువుల పాస్వరము, పొటాష్ ఎరువును వేయడ వలన కొబ్బరిచెట్లు మంచి పుష్టిగా పెరుగుతాయి. ముఖ్యముగా పాస్వరపు ఎరువులకంటే పొటాష్ ఎరువులద్వారా మంచి కాపు వస్తాయి. ఒక చెట్టుకు సగటున 0.2 నుండి 0.5 కిలోగ్రాముల అమ్మోనియా సల్ఫేట్, 0.2 నుండి 0.5 కిలోగ్రాముల ఫాస్ఫరిక్ యాసిడ్, 0.5 నుండి 1.7 కిలోగ్రాముల పొటాష్‌ను సరఫరా చేయడం వలన ఎక్కువగా కాయలు కాచినట్లు పరిశోధనద్వారా తేలింది. ఎకరానికి 180 నుండి 45850 కిలోగ్రాముల పచ్చి కొట్టను వడగొట్టిన తరువాత పైవరిచిన రసాయనిక ఎరువులను వేసినట్లయితే కొబ్బరిచెట్లు మరింత ఎక్కువగా కాపు ఇస్తాయి.

పెరటితోటలలో బెండపాదులు

మేలురకం పూసా పాపనీరకం బెండవిత్తనాలను జూలై మాసములో పెరటితోటలో వేసుకోవచ్చును. వరుసకు వరుసకుమధ్య 18 అంగుళాల దూరం వుండేటట్లు, మొక్కలకు మధ్య 12 అంగుళాల దూరం వుండేటట్లు ఈ విత్తనాలను నాటాలి. ఈ రకం బెండకు పమువుచన్న, ఆకుపచ్చ తెగుళ్ళు సోకదు. ప్రతిమొక్కకి ఒకటిన్నరాంబాల అమోనియం సల్ఫేటును, భూమికి లోపల ఒక సెంటీమీటరులోతున రసాయనిక ఎరువు వేసి మట్టి తిరగదీయాలి. మొక్కలు బాగా పెరగడానికి ఫిబ్రవరిమాసం వచ్చేవరకూ మూడు వారములకొకసారాయం రసాయనిక ఎరువు వేస్తూండాలి. ఉర్లాంబాలములో తోటలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తైనకాలవతో కలిసి నీరు బయటికిపోయే ఏర్పాటు చేయాలి. తోటలోని మొక్కలకు చీడలు, తెగుళ్ళు పట్టకుండాను, ఊట ఎక్కువై మొక్కలు కుళ్ళిపోకుండాను తగిన చర్యలు తీసుకోవాలి.

పొగాకు నారుమళ్ళు

నల్లనేలలో వారమళ్ళు కట్టవలసినప్పుడు ఎకరానికి 10 బండ్ల చొప్పున ఇసుక చేర్చాలి. దీ వలన మురుగునీరు త్వరగా పోయి భూమిగట్టి నంతగా లిపోనుకుపోతుంది. ఆ తరువాత 10 12 బండ్ల పశువుల పెంటనేసి బాగా కలియదున్నాలి.

పచ్చిఎరువు పైరు చల్ల తోటలలో అకు దొరికినప్పుడు విడవకుండా దుక్కిదున్నుతూ వుండాలి. అలా నెలా ఇరులోగా పిలైనంత త్వరలో ఎకరానికి 6 బండ్ల మునక పశువుపెంట వేయాలి.

పిచ్చిరొట్ట ఎరువు

భూసారాన్ని పెంచడానికి పచ్చిరొట్టను విస్తారముగా పాడాలనే విషయం ప్రతిరైతుకీ తెలిసినదే. ప్రతి రైతూ తోటట్టవల వార, చేనుగట్ల వార, ఖాళీస్థలాల పచ్చిరొట్టనిచ్చే మొక్కలనూ చెట్లనూ పెంచవచ్చును. వీటిలో గ్లయిరిసీడియా మంచిరొట్ట నిస్తుంది. ఈ మొక్కలు బాగా పెరగటమేగాకుండా పాతిన రెండవ సంవత్సరంనుంచి రొట్టనివ్వడం ఆరంభిస్తాయి వీటిని తగు ప్రకారంతో పెంచినట్లయితే మూడవ సంవత్సరం నుంచీ పుష్కలముగా పచ్చిరొట్టనిస్తాయి. వీటిని చేనుగట్లపైన ఆరు అడుగులకు ఒక మొక్కచొప్పున బాగా తయారు చేసిన గోతులలో పాతవలెను. బాగా ఎదిగిన తరువాత ఏడాదికి రెండు పర్యాయములు వీటినుండి రొట్టతీయవచ్చును. బాగా పెరిగిన మొక్కనుండి ఏడాదికి సుమారు 250 పౌనల పచ్చి రొట్ట లభిస్తుంది. మిగిలిన పచ్చిరొట్ట కంటె దీనిలో పత్రజని ఎక్కువగా వున్నట్లు కనుగొనబడింది. ఇదేగాక పెంబలి, కసింద, జిల్లేడు, సేపాళ, తంగేడువంటి మొక్కలు లేత తుప్పల నుండి, జానుగ, సిరిగన్నేరు, వేప, గంగరావి మొదలగు చెట్లనుండి లభించే పచ్చిరొట్ట పరిచేలకు బాగా ఉపయోగిస్తుంది ఏమైనా గట్లమీద గ్లయిరిసీడియా మొక్కలను సుళభముగాను, లాభదాయకముగాను పెంచవచ్చును వసంతోత్సవ సమయంలో వీటిని అన ఖాళముగా నాటినట్లయితే ఉభయతారకంగా వుంటుంది.

(బి.సి.ఎ.ఆర్.)

అల్లపుపంట - జాగ్రత్తలు

అకుమచ్చ తెగులు

హిరూచంపరేక్‌లో ఇటీవల ఖారీయొక్కన అల్లపు పంట నష్టపోవడమే తూంది. రైతులకు దీనిద్వారా ఎకరానికి రు. 200 నుండి రు 800 లు వరకూ ఆదాయం వస్తూంది. అయితే అకుమచ్చతెగులు, కొమ్ముకుళ్ళతెగులు ద్వారా ఈ పంట విశేషముగా దెబ్బతీస్తూంది. మొదట ఆకులకు తేమతో కూడిన వలయాకారపు మచ్చలు ఏర్పడతాయి. అటు తర్వాత వీటిపై అసంఖ్యాకముగా పల్లపి సూక్ష్మజీవులు చేరుతాయి. ఇవి ఆకులలో వుండే క్లోరోఫిల్ అనే పదార్థాన్ని పీలిచేస్తాయి అందువలన అల్లపు పంట విశేషముగా దెబ్బతింటుంది. ఈ తెగులును 5:5:50 బోర్డో మిశ్రమాన్ని ఒకటి రెండు పర్యాయములు చల్లడంద్వారా అరికట్టవచ్చును.

కొమ్ముకుళ్ళు తెగులు

మొదట మొక్క క్రింది భాగములో వుండే ఆకులు పసుపుపచ్చ రంగుగా మారడం ఈ తెగులు పట్టినట్లు చిహ్నం. క్రమంగా మొక్క పూర్తిగా పసుపుపచ్చగా మారిపోతుంది. ఇటువంటి మొక్కను లాగినప్పుడు సులభముగా దుంపనుండి వేరుపడిపోతుంది. ఈ తెగులుపట్టిన అల్లపుకొమ్ములుబూడిద రంగుగా మారిపోతుంది కొంచెం కొమ్ములు నొక్కినప్పుడు పూర్తిగా మెత్తనైపోతాయి. ఇటువంటి కొమ్ములకు ఒక్కసారిగా మిగులుతుంది. ఈ తెగులు ముఖ్యముగా నేలద్వారాను, విత్తనము ద్వారాను వ్యాపిస్తుంది.

నివారణము:- విత్తనము జాగ్రత్తగా ఎన్నుకొని ఈ తెగులు సోకిన విత్తనాన్ని పూర్తిగా తొలగించివేయాలి ఈ విత్తనాన్ని నాటడానికి ముందు కొమ్ములను మూడు నిముషాలపాటు 0.5 శాతము ఆగల్లాల్ ద్రవములో ముంచి, ఆ తరువాత 0.1 శాతము సెరిసాన్ ద్రావకములో 30 నిముషాలపాటు లేదా 0.3 శాతము కాపెస్సాన్ లో ఒకగంటపాటు వుంచాలి. ఇక్కడ ఒక జాగ్రత్త తీసుకోవాలి. మెర్క్యూరియల్ ఔషధాలలో పైన పేర్కొనిన దానికంటె ఎక్కువసేపు ఉంచినట్లయితే విత్తనాలు విషతుల్యముగా పెరుగుతాయి. నేలలో ఈ తెగులు విషతుల్యముగా వచ్చే పరిస్థితి కన్పిస్తే విత్తనాన్ని నాటడానికి ముందు 0.3 శాతము కాపెస్సాన్‌తో నేలను శుద్ధిచేయాలి. లేదంటే విత్తనాన్ని నాటే గోతులలో దీనిని వేయాలి దీనివలన పంటకూడా ఎక్కువ పడుతుంది ఈ పద్ధతివలన తెగుళ్ళు పట్టకుండా విత్తనాలు బాగా మొలకెత్తి శక్తిమంతమైన మొక్కలు రావడానికి దోహదం అవుతుంది.

(ఎం.ఎస్.)

లేఖావళి

పవిత్ర స్థలములు జూదశాలలు కారాదు

ఆర్యా!

ఈ నవీనయంత్ర కాలములో దేవాలయాలు, చర్చిలు, మస్జిద్‌లు మొదలగునవి పవిత్రపుణ్యస్థలములుగా యెంచి మానవకోటి పవిత్రత్వము పూజా, పురస్కారములు చేయుచున్నారు. ప్రకృతి రమణీయములైన జలాశయములు, వరులు, పర్వతములు, వృక్ష రాజములను కూడా పవిత్రస్థలములుగానే భావించుచున్నది మానవలోకం. ఒక విధముగా చూచి

పరిచేతలో సత్తలను అరికట్టుట

అకుమళ్ళలో విపరీతముగా సత్తలు పుండడుపవన గిడలు మొలకెత్తగానే ఆ మొలకలను అవి తినివేస్తాయి. మరిలో ఎక్కువగా సత్తలు పుట్టినప్పుడు మొత్తం మడి అంతా తెల్లబారి పచ్చపడును. సాధారణముగా మన రైతులు అకుమడి ఇంకేమో కారణాల వల్ల బాగా మొలకెత్తకపోతే అనుకుంటారు.

1955 ప్రాంతములో సత్తలవలన మొలకెత్తే పరిచిత్తనాలకు విపరీతమైన నష్టం సంభవిస్తూండడం కనబడింది కాపర్ సల్ఫేట్ ద్వారా ఈ సత్తలవలన కలిగేనష్టాన్ని అరికట్టవచ్చునని తేలింది. ఒక యూనిట్ కాపర్ సల్ఫేట్‌ను అనేక లక్షల రెట్ల నీటిలో కలిపి ఉపయోగించిన ఆ నీరు సత్తలను నాశనం చేయడానికి ఎంతో బాగా పనిచేస్తుంది. ఒక పరిశోధనలో బాగా నీరుపెట్టిన ఒక ఎకరం చేలకు 5 పౌనల కాపర్ సల్ఫేట్‌ను ఉపయోగించి పూర్తిగా సత్తలను నాశనం చేయడ, అరికట్టింది. ఒక పర్యాయం దీని నుపయోగించి నప్పుడు సత్తలు పూర్తిగా నాశనము కాకపోతే తిరిగి ఇంకొక పర్యాయం ఉపయోగించవలసి వుంటుంది పరిచేటకు కాపర్ సల్ఫేటు ఉపయోగం కేవలము క్రిమినాశకముగా.

మాత్రమేకాక పరిచేటకు ఎరువుగా కూడా ఉపయోగిస్తుంది. దీనిని గురించి ఇంకొక పర్యాయము తెలియజేయబడుతుంది.

(ఎ. ఐ. ఎస్.)

మలేషియా నుండి బ్రిటిష్ సేనల ఉపసంహరణ

కౌలాలంపూర్, జూలై 3

ఇండోనేషియా - మలేషియాల మధ్య ఒప్పందంఅరిగి. వివాదం ముగిసిన విదవ తూర్పు మలేషియా ప్రాంతములోని (సారవాక్, సభాలోని) బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరిస్తామని బ్రిటిష్ విదేశాంగమంత్రి మైకేల్ స్టీవర్టు తెప్పారు.

నచో ఉద్యానవనములను సహితము పుణ్యభూమిగనే తెప్పకచ్చును. ఏంయనమానవుడు పగలంతయు శ్రమించి సాయం సమయములో ఈ ఉద్యానవనములలోకి ప్రకృతిసౌందర్యమును కనులారగాంచి, తాను పగలంతయు పడిన శ్రమను మరచుటకు తోడ్పడుచున్నవి ఈ ఉద్యానవనములు

కాని వీటన్నింటిని విస్మరించి పాపచింతనయే లేని వాస్తికులు కొందరు ఈ పవిత్ర స్థలములను సద్వినియోగం చేసుకొనక వీటిని జూదగృహములుగా చేయుచున్నారు. వారు సమయా సమయములు లేక తాము కష్టించి సంపాదించిన విత్తమునంతను పేక ముక్కలాటయందో లేక పచ్చీసు ఆటయందో లేక మరే యితర ఆటలయందో పెట్టి, ఆడి చివరకు బికారులుగామారుచున్నారు. దేశములో నున్న కొందరులో సగభాగము యిట్టి వారేయని చెప్పుట అసమంజసము గాదు. వీరు ముఖ్యముగా ఉద్యాన వనములలోను శిథిలావస్థలో నున్న దేవాలయములు మొదలగువాటిలోను చేరి తమ క్రీడలను యథేచ్ఛగా నిర్వహించుకొనుచున్నారు. ఉదాహరణకు హైదరాబాదులో వయా పూల్ దగ్గరగల ఉద్యానవనము, హనుమకొండలోని వెయ్యిస్తంభములగుడి, ఇవి చుట్టుపట్ల గల చిన్న చిన్న కొండ ప్రదేశములందు దొంగచాటుగా సమావేశములకు ఈ చిహ్నములు కనుపించును. ఇది వాస్తవము కూడా.

వాస్తవమైనబ్బులు మొదలైనవల్ల బజారులలో అకుగుచున్న అక్రమ వ్యాపారములను అరికట్టుచున్న ప్రభుత్వాధికారులు వాటికంటె ముఖ్యముగా పైన పేర్కొనబడిన పవిత్రస్థలములను చిన్న చూపు చూడక తగిన కట్టుదిట్టములను చేయవలసినదిగా కోరుచున్నాను. ఇట్లు

టి. సుబ్రహ్మణ్య శాస్త్రి
హన్మకొండ, వరంగల్లు.

శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు యొక్క సువాసనను పొందాలంటే

హైకోర్టు

... వర్జీనియా సువాసనను నిలపడానికి ఫోయిల్‌తో కప్పబడింది.

వర్జీనియా రుచిని పొందండి

కాల్చండి

హైకోర్టు



22 పైసలకు 10 / వజీర్ సుల్తాన్ తయారీ